ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీ యశో భూమిలో 2026 సెమికాన్ ఇండియా సమావేశాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా వృద్ధి సాధిస్తుండడంతో భారత్ పై ప్రపంచ విశ్వాసం పెరుగుతోందని ప్రధానమంత్రి అన్నారు.

2. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ కథ భారత్ లోని ధైర్యం , ప్రజాస్వామ్యం, సమగ్రతకు నిదర్శనమని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రాష్ట్రపతి , ఉప రాష్ట్రపతి, పలువురు నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

4. ఢిల్లీ, అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ప్రారంభమయ్యే మూడవ, తుది టీ20 మ్యాచ్ లో భారత్, ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.

**DAY-PM-SEMICON-INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీ యశో భూమిలో 2026 సెమికాన్ ఇండియా సమావేశాలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగే సమావేశాల్లో సెమికాన్ రంగంలో సహకార పెంపు, పెట్టుబడులు, సృజన, నైపుణ్యాభివృద్ధి, తదితర అంశాలను చర్చిస్తారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి... భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా వృద్ధి సాధిస్తుండడంతో భారత్ పై ప్రపంచ విశ్వాసం పెరుగుతోందని అన్నారు. సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశ నిర్మాణం కోసం నేడు ప్రతి పౌరుడు పాటు పడుతున్నాడని చెప్పారు. సెమి కండక్టర్ రంగంలో భారత్ వేగంగా ముందంజలు వేస్తోందని, సృజనకు, పెట్టుబడులకు, అభివృద్ధికి అనేక అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. సెమీకండక్టర్ల రంగంలో ప్రిఫర్డ్ డెస్టినేషన్ గా మారాలని భారత్ ఆకాక్షింస్తోందని మోదీ అన్నారు.

బైట్ ... నరేంద్రమోదీ

కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్... కొన్ని దశాబ్దాల పాటు సెమీ కండక్టర్ పరిశ్రమలు నెలకొల్పాలని దేశం ఆశించినప్పటికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో మాత్రమే ఆ కల సాకారమైందని అన్నారు. పునాది నేడు ఏర్పడిందని, ఆరు కీలక మూల స్తంభాల ఊతంతో సెమీకాన్ 2.0 భారీ పరిశ్రమగా రూపుదిద్దుకుంటున్నది అన్నారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

కార్యక్రమంలో 6 వందల ఎగ్జిబిటర్లు, 3 వందల అంతర్జాతీయ కంపెనీలు, 50 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

NSD

**తెలంగాణ విమోచన దినోత్సవం**

కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 17, 1948న 'ఆపరేషన్ పోలో ' ద్వారా నాటి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు జరిపారు. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిలతో కలసి పరేడ్ గ్రౌండ్స్ లోని వార్ మెమోరియల్ వద్ద 'రీత్ సెర్మనీ' ద్వారా అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్ , బండి సంజయ్ లతో కలిసి కేంద్ర సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ముఖ్య అతిథిగా హాజరైన ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ ... హైదరాబాద్ కథ భారత్‌లోని ధైర్యం , ప్రజాస్వామ్యం, సమగ్రతకు నిదర్శనమని అన్నారు. 500 కంటే ఎక్కువ సంస్థానాలను విలీనం చేసి దేశం విచ్ఛిన్నం కాకుండా కాపాడటంలో సర్దార్ పటేల్ నిర్ణయాత్మక పాత్ర పోషించారని కొనియాడారు.

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ ... దేశం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధులను స్మరించుకున్నారు.

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా మాట్లాడుతూ ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత సిద్ధించిన హైదరాబాద్ విమోచన భారత చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు.

కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఇది ఐదోసారి అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి వెల్లడించారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ... నైజాం నిరంకుశ పాలన , రజాకార్ల అరాచకాలపై పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో హనుమకొండ వేయి స్తంభాల గుడి శకటం, బతుకమ్మ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

MS

**PM BIRTHDAY WISHES - PREZ, VP**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రాష్ట్రపతి , ఉప రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి , ముఖ్యమంత్రి పదవులను అలంకరించి, గత 25 సంవత్సరాలు గా మోదీ ప్రజాసేవలో , దేశ నిర్మాణంలో నిమగ్నమయ్యారని ముర్ము సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. అత్యంత వేగవంతమైన సుపరిపాలన , సమ్మిళిత అభివృద్ధి అంశాల్లో ప్రధానమంత్రి అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పారని చెప్పారు. మన ఘన సంస్కృతి పట్ల గర్వంతో, వారసత్వాన్ని పరిరక్షకుంటూ దేశం నేడు అభివృద్ధి పథంలో పయనిస్తోందని ద్రౌపది ముర్ము అన్నారు.

ప్రధానమంత్రి దార్శనిక నాయకత్వంలో భారత్ నేడు ప్రపంచ పటంలో వెలుగులీనుతోందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తోందని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణ అన్నారు. దుర్భర పేదరికం

నుంచి 25 కోట్లమంది భారతీయులకు విముక్తి లభించిందని , డిజిటల్ విప్లవం కోట్లాది భారతీయులు సాధికారులను చేసిందని , అంతరిక్షం , అత్యాధునిక సాంకేతికత, వైద్య రంగం, మౌలిక రంగం, ఉత్పాదన రంగాల్లో భారత్ గణనీయమైన వృద్ధిని సాధించిందని అన్నారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవ పట్ల మో దీ అంకితభావం , నిబద్ధత ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని అంటూ భగవంతుడు ప్రధానమంత్రికి చక్కని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

రాజ్యసభలో విపక్ష నేత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసేఫ్ విజయ్ , డిఎంకే నేత స్టాలిన్, ఏఐడిఎంకె నేత పళనిస్వామి కూడా ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

NSD

**PM-PUBLIC-GESTURES**

జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇటువంటి ఆశీస్సులు ప్రజలకు సేవ చేయాలన్న తన సంకల్పాన్ని మరింత ధృడంగా చేస్తాయని మోదీ స్పందించారు.

NSD

**PM-VISHWAKARMA**

దేశంలో ఈరోజు విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్నారు. 2023లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన పీఎం విశ్వకర్మ పథకానికి నేటితో

మూడేళ్లు పూర్తయ్యాయి. ఎంపిక చేసిన 18 చేతివృత్తుల కళాకారులకు గుర్తింపు కార్డులు, టూల్ కిట్లు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌలభ్యాలను పథకం కల్పిస్తుంది. ఇప్పటి వరకు 30 లక్షల మంది పథకం ద్వారా లబ్ది పొందారు. పీఎం విశ్వకర్మ పథకం మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈరోజు కోల్ కతాలో వేడుకలు ఏర్పాటు చేసింది. MSME శాఖ మంత్రి జితిన్ రామ్ మాంఝీ, పశ్చిమ బంగా ముఖ్యమంత్రి సువేందు అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

NSD

**SWACCHTA HI SEVA**

ఈరోజు నుంచీ దేశ వ్యాప్తంగా 2026 స్వచ్ఛతా హీ సేవా ఉద్యమ కార్యక్రమాలు మొదలయ్యాయి. స్వచ్ఛత మే సహభాగ్ - స్వచ్ఛ్ భారత్ , వికసిత్ భారత్ అనేది ఈ ఏటి ఇతివృత్తం. 5 ముఖ్యమైన సూత్రాల ను అ నుసరించి ఈ సంవత్సర కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి. క్యాంపెయిన్ వివరాలను జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ వెల్లడిస్తూ... ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటకులను ఎక్కువగా ఆకర్షించే ప్రాంతాలు , బీచ్ ల పరిశుభ్రతపై దృష్టి సారిస్తామని చెప్పారు. అక్టోబర్ 1న, ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సా థ్ పేరిట స్వచ్ఛంద శ్రమదానం , cleanliness డ్రైవ్ లను నిర్వహిస్తారు.

**NSD**

**INDIA-CONDEMNS-PAK**

ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ తీరును భారత్ తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదులకు పాకిస్తాన్ సురక్షిత స్థావరాలను కల్పించడంతోనే అల్ ఖైదా సంస్థ

అమెరికాలో సెప్టెంబర్ 11న ఉగ్రదాడికి పూనుకునే అవకాశం కలిగిందని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సమావేశంలో భారత్ చెప్పింది. కార్యక్రమంలో ప్రసంగించిన భారత దౌత్యవేత్త పి హరీష్, సెప్టెంబర్ 11 ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడానికే పరిమితం అవక ఉగ్రవాదాన్ని పెంచి పోషించే వారిని గుర్తించాలని పిలుపునిచ్చారు.

**NSD**

**J-K-TERRORISTS-KILLED**

జమ్మూ కాశ్మీర్ ఉదంపూర్ జిల్లా బ్రట్టాల్ ప్రాంతంలో జమ్మూ కాశ్మీర్ పోలీసులు, సీఆర్పీఎఫ్ సంయుక్త చర్యలో జరిపిన ఉగ్రవాద వ్యతిరేక చర్యలో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికికి సంబంధించి నిన్న రాత్రి సమాచారం అందడంతో వాతావరణ పరిస్థితులు అనూకులించనప్పటికీ భద్రతా బలగాలు సోదాలు మొదలుపెట్టాయి.

**NSD**

**AKASHVANI-SWACHHATA PLEDGE**

2026 స్వచ్ఛతాహీ సేవా ఉద్యమంలో భాగంగా ఈరోజు న్యూఢిల్లీలోని ఆకాశవాణి ప్రాంగణంలో ఆకాశవాణి న్యూస్ సర్వీసెస్ డివిజన్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ అధికారులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రమాణాన్ని చేయించారు. న్యూస్ విభాగం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎస్ సుబ్రహ్మణ్యం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

**CRICKET - IND VS AFG**

ఢిల్లీ, అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఈ సాయంత్రం ఏడున్నరకు ప్రారంభమయ్యే

మూడవ, తుది టీ20 మ్యాచ్ లో భారత్, ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది. ఇప్పటికే 2-0 తో భారత్ సిరీస్ ను కైవసం చేసుకుంది.

**NSD**

**BJP - SEVA SANKALP**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఈరోజు నుంచీ నెల రోజుల పాటు దేశ వ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రభుత్వ నాయకుడిగా మోదీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ శ్రేణులు సేవా దివస్ గా పాటిస్తూ రక్తదాన శిబిరాలు , మొక్కలు నాటే కార్యక్రమాలు , పరిశుభ్రత, అంగన్వాడీ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నారు.

NSD

**BISHAL DP-I 17.09.2026**

**REV DAY PM-SEMICON INDIA**

Prime Minister Narendra Modi today inaugurated SEMICON India 2026 at Yashobhoomi in New Delhi. The three day conference is focussing on advancing collaboration, investment, innovation and talent development in India. Speaking on the occasion, Mr Modi said that on one side India's economy is growing and the other side, global trust in India is also growing. He said, every citizen of the country is working with a commitment to build a developed India. Prime Minister said, India's semiconductor ecosystem is expanding rapidly and it is is opening new opportunities for innovation, investment and growth.

(**Byte - Narendra Modi)**

On the occasion, Union Minister of Electronics and IT Ashwini Vaishnaw said that India had wanted to establish a semiconductor industry for several decades, but it was possible only under the leadership of Prime Minister Narendra Modi. He said, the foundation has now been laid and the next step is to build the industry through Semicon 2.0, which focuses on six major pillars. This include semiconductor design, machines and

materials, memory, silicon, compound and logic fabrication units and research and development. He said, the government has set a target to support at least 200 startups and companies to design chips in India across the spectrum of semiconductor requirements.

(**Byte - Ashwini Vaishnaw)**

The SEMICON India 2026 event has brought together over 600 exhibitors, 300 international companies, and delegations from more than 50 countries. The exhibition features six country pavilions representing Japan, South Korea, Malaysia, Netherlands, Singapore and Sweden, twelve State Government pavilions, and a dedicated Startup Pavilion. The conference and exhibition, being held from today is being organized on the theme Silicon to Systems: Building the Ecosystem. It has brought together global and Indian companies, policymakers, investors, researchers, start-ups, academic institutions and students from across the semiconductor and electronics value chain.

<><>ANUPAM/PHONE/DIPENDRA/ANAND/1151

**BISHAL DP-I 17-09-2026**
**AKASHVANI-SWACHHATA PLEDGE**

Director General of News Services Division (NSD), Akashvani, Rajeev Kumar Jain administered the Swachhata Pledge to officers and staff at the premises of Akashvani in New Delhi, today. Additional Director General (News), S. Subramanian, was also present on the occasion. The pledge was administered as part of the ongoing Swachhata Hi Seva (SHS) 2026 campaign being observed across the country from today till the 2nd of next month. The campaign, organized under the theme 'Swachhata Mein Sahbhaag, Swachh Bharat, Viksit Bharat', seeks to promote cleanliness, public participation and collective responsibility towards building a cleaner and more developed India. **PRIYA/1149HRS**

**TRIPTI MP-I 17.09.2026**
**MORN. SWACHHATA HI SEVA 2026**

The Swachhata Hi Seva Campaign 2026 has started across the country from today. The theme of this campaign is Swachhata Mein Sahbhag; Swachh Bharat, Viksit Bharat. This year's Swachhata Hi Seva campaign is centred around five key pillars. These pillars are: Transformation of cleanliness target units and clean public places, Swachh

Paathshala: Yuva for Swachhata, Safai Mitra Suraksha Evam Samman Shivir, Jan Bhagidari for Swachhata, and Swachhata Se Samriddhi. The campaign mobilises citizen action and ownership for Swachhata, adopting a Whole of Government and Whole of Society approach, with a focus on shared responsibility, sustained cleanliness and participation across rural and urban India. Alongside the five campaign pillars, the campaign places people and Jan Bhagidari at the centre, with additional emphasis on awareness of the Solid Waste Management Rules, 2026 and the roles and responsibilities of different stakeholders, including four-way source segregation. Sharing details of this year's campaign, Jal Shakti Minister C R Patil said that on the occasion of world tourism day, special focus will be on cleaning of tourist sites including high footfall areas, and tourist centric beaches. On 1st October, simultaneous voluntary shramdaan and cleanliness drives across the country will be held under Ek Din, Ek Ghanta and Ek Saath.

**(BYTE-C R PATIL)**

**<<>> SAKLEN/0658**

**BISHAL DP-I 17.09.2026**

**PM VISHWAKARMA (With V/C)**

PM Vishwakarma Scheme has completed three years today. Prime Minister Narendra Modi had launched this scheme on this day in 2023 to provide end-to-end support to traditional artisans and craftspeople engaged in 18 identified trades. The Scheme provides a comprehensive package of support comprising recognition through PM Vishwakarma certificates and identity cards, skill upgradation, toolkit incentive, credit support, incentives for digital transactions and marketing support. More from our correspondent.

**(V/C - DIPENDRA/SAKLEN)**

*The PM Vishwakarma Scheme has achieved a significant milestone, with 30 lakh beneficiaries registered under the initiative. The Scheme seeks to strengthen the traditional skills of Vishwakarmas by providing them with institutional support, modern tools, access to finance, skill upgradation and market linkages and enabling them to enhance their income. Around 24 lakh 50 thousand Vishwakarmas have so far received Basic Skill Training through the Ministry of Skill Development and Entrepreneurship. Under the credit component, more than six lakh Vishwakarmas have been provided loans of up to one lakh rupees at a concessional interest rate of five percent per annum. In addition, over 18 lakh modern toolkits have been*

*delivered to Vishwakarmas at their doorsteps through India Post. With Dipendra Kumar, Saklen Akhtar, Akashvani News Delhi.*

**<><><>DIPENDRA/1114**

**TRIPTI MP-I 17.09.2026**

**PREZ VP-PM BIRTHDAY WISHES**

**President Droupadi Murmu, and** Vice President C P Radhakrishnan **have** extended greetings to Prime Minister Narendra Modi on his birthday today. In a social media post, President Murmu lauded Mr Modi's exemplary public service and contribution to nation-building over the past 25 years, spanning his tenure as Chief Minister and Prime Minister. In her message, the President noted that the Prime Minister has set multiple benchmarks of good governance and given unprecedented momentum to inclusive development. She emphasized that the country is advancing towards modern progress with cultural pride, effectively balancing heritage with development. President Murmu wished the Prime Minister good health and a long life to continue his relentless service to the nation. The Vice President said that under the visionary leadership of Mr Modi, India is shining as a bright spot in the world and is among the fastest-growing major economies. He highlighted that more than 25 crore Indians have come out of extreme poverty. Mr Radhakrishnan said a transformative digital revolution has empowered millions, while every sector, from space, technology and healthcare to infrastructure and manufacturing, has witnessed remarkable growth. Meanwhile, Information and Broadcasting Minister Ashwini Vaishnaw has also extended greetings to the Prime Minister. The Minister said that Mr Modi's commitment and dedication to public service is an inspiration to all. He prayed to God to bless the Prime Minister with excellent health, long life and unwavering energy to continue serving the nation.

**SAKLEN/0810**

**BISHAL:: KAMINI DP-I 17.09.2026**

**J&K-TERRORISTS KILLED**

In Jammu and Kashmir, two terrorists were neutralised in a joint intelligence-based counter-terrorism operation launched in the Brattal area of Udhampur district today. Akashvani Jammu Correspondent reports that the operation was launched last night after security forces received

confirmed inputs about the presence of terrorists in the area. Despite hostile weather, difficult terrain and poor visibility, troops of the J&K Police and CRPF launched a targeted operation, resulting in the neutralisation of two terrorists. The Army said the operation was still in progress, with search and surveillance operations continuing in the area. The operation is still in progress, with search and surveillance operations continuing in the area. Security forces remain deployed to track and neutralise any remaining threat. More details are awaited.

**<><><> N. Gulshan Raina/Jammu/MAIL/1044 HRS**

**BISHAL DP-I 17-09-2026**

**BJP SEVA SANKALP ABHIYAAN**

BJP’s month-long nationwide Seva Sankalp Abhiyaan has begun from today to mark the completion of 25 years of Prime Minister Narendra Modi's public life and service. As part of the Seva Sankalp Abhiyaan which will continue till 17th of next month, the first day of the campaign is being observed as Seva Diwas, under which blood donation camps have been organised across the country. Party President Nitin Nabin inaugurated blood donation camp at the Party Headquarters in New Delhi. Mr Nabin along with other party leaders and workers also donated blood. Later talking to media on the occasion, BJP chief said, party workers across the country are participating in these blood donation camp. He noted that under the leadership of the Prime Minister Modi lives of the citizens have been transformed. Mr Nabin said under the leadership of Prime Minister Modi, India is rapidly moving on the path of development to achieve the goal of Viksit Bharat by 2047.

**BYTE-NITIN NABIN**

In Delhi, Chief Minister Rekha Gupta performed hawan at Khatu Shyam temple. Later talking to media, Ms Gupta said that she wished for Prime Minister's long life and good health. She added that Inspired by Mr Modi's constant emphasis on public service, Delhi government has organised various government-led programs today.

**BYTE-REKHA GUPTA**

**SAKLEN/ANAND/1131HRS**